

సాక్షి పల్నాడు

ఆదివారం । 14 । సెప్టెంబర్ । 2025



బ్యారేజీ నుంచి నీటి విడుదల

దుగ్గిరాల: విజయవాడ ప్రకాశం బ్యారేజీ నుంచి 3,007 క్యూసెక్కులు నీటిని విడుదల చేసినట్లు నీటి పారుదల శాఖ అధికారులు తెలిపారు. బ్యారేజీ వద్ద 12 అడుగులు నీటి మట్టం ఉంది.



పులిచింతల ప్రాజెక్టు సమాచారం

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టుకు ఎగువ నుంచి 2,10,540 క్యూసెక్కులు వచ్చి చేరుతుంది. ప్రాజెక్టు నుంచి దిగువకు 2,50,853 క్యూసెక్కులు వదులుతున్నారు.



నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

ఇంద్రకీలాద్రి: బెజవాడ దుర్గమ్మ సన్నిధిలో జరిగే నిత్యాన్నదానానికి కృష్ణాజిల్లా పోరంకికి చెందిన కొమ్మినేని ప్రతాప్‌కుమార్ దంపతులు శనివారం రూ.లక్ష విరాళం సమర్పించారు.

న్యూస్‌రీల్

పల్నాడు నూతన ఎస్పీగా బి.కృష్ణారావు



నరసరావుపేట రూరల్: పల్నాడు జిల్లా ఎస్పీగా 2014 బ్యాచ్ ఐపీఎస్ అధికారి బి.కృష్ణారావు నియమితులయ్యారు. ప్రస్తుతం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీగా పనిచేస్తున్న కృష్ణారావును పల్నాడు జిల్లాకు బదిలీచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. 2014 నుంచి 2016 వరకు ప్రొబేషనరీ ఐపీఎస్‌గా ఉన్నారు. 27.12.2016 నుంచి 31.08.2017 వరకు విజయవాడ గ్రేహౌండ్స్ అసిస్టెంట్ కమాండర్‌గా పనిచేశారు. 1.9.2017 నుంచి 9.06.2018 వరకు పులివెందుల ఏఎస్పీగా, 21.07.2018 నుంచి 31.10.2018 వరకు తుళ్లూరు ఏఎస్పీగా విధులు నిర్వర్తించారు. 3.11.2018 నుంచి 6.3.2020 వరకు నర్సీపట్నం ప్రత్యేక అధికారిగా బాధ్యతలు నిర్వర్తించారు. 7.3.2020 నుంచి 13.6.2020 వరకు 6వ బెటాలియన్ కమాండెంట్‌గా, 14.6.2020 నుంచి 1.4.22 వరకు విశాఖపట్నం ఎస్పీగా, 3.4.2022 నుంచి 6.9.2023 వరకు ఏసీబీ ఎస్పీగా విధులు నిర్వర్తించారు. 15.07.24 నుంచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీగా పనిచేస్తూ పల్నాడు జిల్లాకు బదిలీ అయ్యారు.

జాతీయ లోక్ అదాలత్‌లో 571 కేసుల పరిష్కారం

రూ.4.60 కోట్లు కక్షిదారులకు అందిన పరిహారం



నరసరావుపేటటౌన్: జాతీయ లోక్ అదాలత్‌లో 571 కేసులు పరిష్కారం కాగా, కక్షిదారులకు రూ.4.60 కోట్ల పరిహారం కింద లభించిందని 13వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్. సత్యశ్రీ తెలిపారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు అదనపు జిల్లా కోర్టు ప్రాంగణంలో శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించారు. న్యాయమూర్తులు మూడు బెంచ్‌లుగా ఏర్పడి రాజీ మార్గంలో కేసులు పరిష్కరించారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు కె.మధుస్వామి, ఎ.సలోమి, న్యాయవాద సంఘ అధ్యక్షులు జి.సుబ్బారావు, అదాలత్ సభ్యులు కె.శివకోటేశ్వరరావు, కె.సునీల్ సింగ్, ఎం.భూదేవమ్మ తదితరులు పాల్గొన్నారు.


మృత్యువులోనూ వీడని బంధం

అనారోగ్యంతో భార్య, పురుగుమందు తాగి భర్త మృతి



నాదెండ్ల: వృద్ధాప్యంలో బతుకు భారమై దంపతులు మృతి చెందిన విషాదకర సంఘటన శనివారం పల్నాడు జిల్లా నాదెండ్ల మండలం కనపర్రు గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు కనపర్రు గ్రామానికి చెందిన బండారుపల్లి నారాయణ (77) అలివేలు (75) దంపతులు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. వీరి కుమారుడు, కుమార్తెలకు వివాహాలై వేరుగా ఉంటున్నారు. శుక్రవారం అర్ధరాత్రి భార్య అలివేలు ఆరోగ్యం క్షీణించి మృతి చెందింది. భార్య మృతిని తట్టుకోలేకపోయిన భర్త నారాయణ ఇంట్లో ఉన్న పురుగుమందు తాగి మృతి చెందాడు. వృద్ధ దంపతుల మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

అమరేశ్వరున్ని దర్శించుకున్న వైశ్యపీఠం మఠాధిపతి



అమరావతి: అమరావతిలోని అమరేశ్వరున్ని శనివారం రాత్రి కర్ణాటక రాష్ట్రంలోని హల్దీపూర్ వైశ్యపీఠం మఠాధిపతి, వైశ్య కుల గురువు వామనాశ్రమం మహాస్వామి దర్శించుకున్నారు. తొలుత ఆలయ అర్చకులు స్వామీజీకి స్వాగతం పలికి దేవాయలంలోకి ఆహ్వానించారు. అమరేశ్వరునికి, బాలచాముండేశ్వరిదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారికి స్వయంగా ప్రత్యేక పూజలు చేసి భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. కార్రక్రమంలో వైశ్య సంఘ నాయకుడు పులిపాటి పవన్‌కుమార్ పాల్గొన్నారు.



ప్రశ్నించే గొంతులపై అక్రమ కేసులా?



కూటమి ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛను, భావ ప్రకటన స్వేచ్ఛను హరిస్తూ, ప్రత్యర్థులపై అక్రమ కేసులు పెట్టడం అప్రజాస్వామికం. సాక్షి దినపత్రికలో వచ్చిన వార్తపై ఆ పత్రిక ఎడిటర్‌ను బాధ్యున్ని చేస్తూ కేసు నమోదు చేయడం దుర్మార్గం. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను కాలరాసే హక్కు ఏ ప్రభుత్వానికీ ఉండదు. కూటమి ప్రభుత్వం దాదాపు రూ.2 లక్షల కోట్ల రుణాలు చేసింది. అభివృద్ధి పేరుతో ప్రభుత్వ భూములను పందేరం చేస్తున్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు అవినీతిపరులుగా మారారు. వారిపై ఎటువంటి కేసులు పెట్టకుండా వారి అవినీతి విషయాలను వెలుగులోకి తీసుకువస్తున్న పత్రికలపై అక్రమ కేసులు బనాయించడం పరిపాటిగా మారింది. సాక్షి దినపత్రిక ఎడిటర్‌పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి.

– వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు, జనచైతన్య వేదిక

మీడియా స్వేచ్ఛను హరించాలనుకోవడం దుర్మార్గం



మీడియా స్వేచ్ఛను కూటమి ప్రభుత్వం హరించాలనుకోవటం దుర్మార్గం. ప్రభుత్వం చేసే తప్పులను ప్రశ్నించే హక్కు మీడియాకు ఉంది. తప్పులను ఎత్తి చూపినప్పుడు వాటిని సరిదిద్దుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. అది వదిలి ప్రశ్నించిన గొంతుని నొక్కాలనుకోవటం దుర్మార్గమైన రాజకీయ చర్య. వీటన్నిటికి భవిష్యత్‌లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. సమాజంలో ఫోర్త్ స్టేట్ అయినా మీడియా పట్ల తప్పుడు కేసులు నమోదు చేసి ఎడిటర్లను పోలీస్‌స్టేషన్లకు విచారణ పేరుతో తిప్పించటం కూటమి ప్రభుత్వం పనితీరుకు నిదర్శనం.

– కాసు మహేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, గురజాల

జిల్లాను అగ్రగామిగా నిలుపుదాం

- సమస్యల పరిష్కారంలో స్పష్టమైన వైఖరి, మూలాలపై దృష్టి అవసరం
- ముందస్తు ప్రణాళికలు, వ్యూహాలు – శీఘ్ర పరిష్కారమే లక్ష్యం
- ప్రభుత్వం కార్యక్రమాల అమలులో నిబద్ధత, పారదర్శకత తప్పనిసరి
- ప్రజలకు నమ్మకంతో కూడిన పరిపాలన మన ముందు ఉన్న ప్రధాన లక్ష్యం
- కలెక్టరేట్‌లో అధికారులతో తొలి సమావేశంలో కలెక్టర్ కృతిక శుక్లా



కలెక్టరేట్‌లో అధికారులతో పలు అంశాలపై సమీక్ష చేస్తున్న నూతన కలెక్టర్ కృతికా శుక్లా

నరసరావుపేట: ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను అర్థం చేసుకొని కలిసి కట్టుగా పనిచేసి వాటిని పరిష్కరిస్తూ జిల్లాను అగ్రగామిగా నిలుపుదామని నూతన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా కొత్త కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆమె జిల్లా అధికారులతో తొలి సమావేశం నిర్వహించారు. ఆమె జిల్లా పరిపాలనలో తీసుకోబోయే చర్యలు, రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత కార్యక్రమాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో చర్చించాల్సిన పలు అంశాలపై స్పష్టమైన సూచనలు చేశారు. ప్రతి శాఖలో పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులు, దరఖాస్తులు, కేసులను సమగ్రంగా పరిశీలించి తక్షణ పరిష్కారం చూపాలని ఆదేశించారు. సమస్యలను సగటు దృష్టితో కాకుండా, మూల కారణాలను గుర్తించి శాశ్వత పరిష్కారం కోసం కృషి చేయాలని చెప్పారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, క్షేత్ర స్థాయిలో సమస్యలు మూడో వ్యక్తి ద్వారా తన వద్దకు రాకుండా ముందుగానే అధికారులే గుర్తించి వాటికి తగిన పరిష్కార సూచనలతో రావాలన్నారు. సమస్యలు తలెత్తిన తరువాత చర్యలు తీసుకోవడం కాకుండా, ముందుగానే సమస్యల నివారణకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. వర్షాకాలం, వరదలు, తాగునీటి సమస్యలు, రహదారి మరమ్మతులు వంటి అంశాలను ముందుగానే అంచనా వేసి చర్యలు తీసుకోవాలని, ప్రజల ఆకాంక్షలను తీర్చడం, వారికి కావాల్సిన సౌకర్యాలను సమయానికి అందించడం లక్ష్యం కావాలని ఆమె స్పష్టంచేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి, పేదల సంక్షేమ కార్యక్రమాలు జిల్లా స్థాయిలో సమర్థవంతంగా అమలవ్వాలని అన్నారు. జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు అన్ని స్థాయిల్లో పరిపాలనలో బాధ్యతాయుత ధోరణి కనబరచాలని ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థల ద్వారా అందిస్తున్న సేవలు ప్రజలకు నిజ సమయంలో చేరేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. కలెక్టరేట్‌కు అర్జీదారులు ఎక్కువగా వస్తున్నారని, వాస్తవంగా డివిజన్, మండల పరిధిలో వారి సమస్యల పరిష్కారానికి అధికారులు సరైన విధంగా చర్యలు తీసుకోవడంలో లోపం, ప్రజల సమస్య పూర్తి వివరాలు తెలుసుకోవడంలో చొరవ చూపకపోవడం ప్రధాన కారణం అన్నారు. ఈనెల 15, 16 తేదీల్లో ముఖ్యమంత్రి కలెక్టర్ల కాన్ఫరెన్స్ సందర్భంగా జిల్లాకు చెందిన ముఖ్యమైన సమస్యలు, రాష్ట్ర, కేంద్రస్థాయిలో రావలసిన అనుమతులు, నిధుల మంజూరు తదితర అంశాలపై సమగ్ర నివేదిక అందచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే, జిల్లా రెవెన్యూ అధికారి ఏకా మురళి, ఆర్డీవో కె.మధులత, రమాకాంతరెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజా ప్రయోజనాలే నాకు ప్రథమం

- నూతన జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా
- కుటుంబ సభ్యులతో కలసి బాధ్యతల స్వీకారం
- స్వాగతం పలికిన జేసీ, అధికారులు
- కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో స్వాగతం పలికిన పూర్వ కలెక్టర్ అరుణ్‌బాబు



కుటుంబ సభ్యుల మధ్య బాధ్యతలు స్వీకరిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

నరసరావుపేట: ప్రజలు, ప్రజా ప్రయోజనాలే ప్రథమం అనే నినాదంతో ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టరుగా కుటుంబ సభ్యుల మధ్య ఆమె శనివారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించేందుకు కలెక్టరేట్‌కు వచ్చిన ఆమెకు జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే, డీఆర్‌ఓ ఏకా మురళి, ఆర్డీఓ కె.మధులత, ఇతర జిల్లా అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. పూజారులు మంత్రోచ్చారణతో స్వాగతం పలికారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు చేసి, జిల్లా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. 2016–18 కాలంలో ఉమ్మడి గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టరుగా పల్నాడు ప్రాంతంలో చేసిన పర్యటనలు తనకు ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయానికి వెళ్లిన ఆమెకు పూర్వ కలెక్టర్ పి.అరుణ్‌బాబు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆమెను జిల్లా అధికారులతోపాటు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, పలువురు రాజకీయ, కులసంఘాల నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.

అమరేశ్వరాలయ ట్రస్టు బోర్డు నియామకం

అమరావతి: ప్రసిద్ధ శైవక్షేత్రం అమరావతి అమరేశ్వరాలయానికి పాలక వర్గాన్ని నియమిస్తూ దేవదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ కార్యాలయం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆలయ అనువంశిక ధర్మకర్తల వారసుడు రాజా వాసిరెడ్డి మురళీ కృష్ణ ప్రసాద్, పీసపాటి నాగేశ్వరశర్మ, వడ్లమూడి శివపార్వతి, మేకల శివశంకర్, ఘంటా పున్నారావు, పోలిశెట్టి వెంకటసత్యనారాయణ, ఆలా వీరబాబు, నాదెండ్ల శ్రీదేవి, సూరేపల్లి అనూషా, మేడా వెంకటరమణ, మేడికొండ ఉషారాణిలతోపాటు ఆలయ ముఖ్య అర్చకుడు కైతేపల్లి సుధీర్‌శర్మలు పాలకవర్గ సభ్యులుగా నియమితులయ్యారు.

సత్తెనపల్లిలో కుండపోత



పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో నిలిచిన వర్షపునీరు

సత్తెనపల్లి: బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తన ప్రభావంతో నియోజకవర్గ వ్యాప్తంగా శనివారం కుండపోత వర్షం కురిసింది. పట్టణంలో మధ్యాహ్నం 12:30 గంటలకు ప్రారంభమైన వర్షం సాయంత్రం 4:30 గంటల వరకు ఏకధాటిగా కురిసింది. దీంతో పట్టణంలోని రహదారులు, లోతట్టు ప్రాంతాలు జలమయంగా మారాయి. ముఖ్యంగా పట్టణంలోని నాగన్నకుంట ప్రాంతంలోని ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. తాలూకా సెంటర్‌లో గల కోర్టు ప్రాంగణంలో, బాలికోన్నత పాఠశాల ప్రాంగణం, పాత కేంద్రియ విద్యాలయ ప్రాంగణంలో వర్షపు నీరు నిలిచింది. అంతేగాక వాహనదారులు, పాదచారులు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు.

తెనాలి నుంచి తీరాలు దాటిన ప్రతిభ

- ఇంటర్న్ నుండి గ్లోబల్ లీడర్ వరకు
- అనుదీప్ ముత్తవరపు ప్రస్థానం
- కొత్త సాంకేతిక పరిజ్ఞానంలో సత్తా చాటిన అనుదీప్
- కేంద్ర ప్రభుత్వం నుంచి 'యూత్ ఐకాన్' ప్రత్యేక గుర్తింపు



తాను చదివిన కెల్లొగ్ యూనివర్సిటీలో విద్యార్థులతో...



అనుదీప్ ముత్తవరపు

తెనాలి: ఒక చిన్న స్టార్టప్ కంపెనీలో చేరిన పదేళ్లలోనే ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో ఒకటైన సంస్థలో అతి పిన్నవయస్కుడైన సీనియర్ డైరెక్టర్‌గా అనుదీప్ ముత్తవరపు ఎదిగారు. క్లౌడ్, డేటా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో సాంకేతికతలకు నాయకత్వం వహిస్తున్నారు. ఆరు దేశాల్లో విస్తరించిన రెండు వందలమంది సభ్యుల బృందాన్ని నిర్వహిస్తూ, ప్రపంచవ్యాప్తంగా అత్యవసర సేవల సిబ్బందికి సాధికారత కల్పించే పది బిలియన్ డాలర్ల పోర్టుఫోలియోకు మార్గదర్శకత్వం వహిస్తున్నారు. ఆ కృషికి గుర్తింపుగా భారత ప్రభుత్వం 'యూత్ ఐకాన్' గౌరవాన్ని అందించింది.

చదువుకునే దశ నుంచే..

అనుదీప్ ముత్తవరపు సొంతూరు తెనాలి సమీపంలోని వరహాపురం. తండ్రి ఉద్యోగరీత్యా తెలంగాణాకు వెళ్లారు. గుంటూరు జిల్లాలోని కేఎల్ యూనివర్సిటీలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్‌లో అనుదీప్ ఇంజినీరింగ్ చదివారు. అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్‌లో టెలీ కమ్యూనికేషన్స్‌లో మరో మాస్టర్స్ డిగ్రీ చేశారు. నార్త్ వెస్టర్న్ కెల్లోగ్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో మాస్టర్స్ డిగ్రీ చదివారు. విద్యార్థి దశలోనే పలు కార్యక్రమాలను చేపట్టి గుర్తింపు పొందారు. కేఎల్ యూనివర్సిటీలో ఇంజినీరింగ్ చదివేటప్పుడే స్టూడెంట్ ఆర్గనైజేషన్స్‌కు అధ్యక్షుడిగా పనిచేశారు. కెల్లోగ్ స్కూలు ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో ఎంబీఏ చేసినప్పుడు చూపిన ప్రతిభకు 'డీన్స్ లీడర్‌షిప్ అవార్డు'ను పొందారు.

పిన్నవయస్కుడు ఆయనే...

2015లో టెక్సాస్‌లోని ప్లానోలో ఉన్న కోడియాక్ అనే చిన్న స్టార్టప్ టెక్నాలజీ సంస్థలో ఇంటర్న్‌గా అనుదీప్ కెరీర్ ప్రారంభించారు. 2017లో మోటరోలా సొల్యూషన్స్ కంపెనీ కోడియాక్‌ను టేకోవర్ చేసింది. కొద్ది సంవత్సరాల్లోనే ఇంజినీర్ నుండి మేనేజర్, డైరెక్టర్ పదవుల నుండి ఏకంగా సీనియర్ డైరెక్టర్ స్థాయికి ఎదిగారు. మోటరోలా కంపెనీ చరిత్రలోనే ఆ పదవిని పొందిన అతి పిన్న వయస్కుడిగా అనుదీప్ గుర్తింపు పొందారు. ప్రస్తుతం ఆరు దేశాల్లో గల ఆయన బృందంలోని 200 మంది సభ్యుల్లో ఎక్కువమంది ఆయనతోపాటు ఉద్యోగాలు చేసినవారే ఉన్నారు. ప్రజా భద్రతా సాంకేతికతలకు అందించిన సేవలకుగాను అనుదీప్, గత జనవరిలో కేంద్ర యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ నుంచి 'యూత్ ఐకాన్–2025' అవార్డు స్వీకరించారు. గుంటూరుకు చెందిన విశ్రాంత కాలేజీ ప్రిన్సిపాల్ కొల్లి కృష్ణప్రసాద్ కుమార్తె, డల్లాస్‌లోనే డేటా సైంటిస్ట్‌గా చేస్తున్న సుస్మితతో అనుదీప్‌కు నాలుగేళ్ల క్రితం వివాహమైంది.

అతివేగానికి రెండు ప్రాణాలు బలి





మృతి చెందిన పరిమి ఆదామ్ బాబు(19), కొమ్మవరపు షారోన్(19)

- ద్విచక్రవాహనంతో ట్రాక్టర్‌ను ఢీకొన్న ఇద్దరు యువకుల దుర్మరణం
- మృతుడు షారోన్ పల్నాడు జిల్లా వాసి
- విజయవాడ- మచిలీపట్నం రహదారిపై రోడ్డు ప్రమాదం

గూడూరు: అతివేగం రెండు ప్రాణాలు బలితీసుకుంది. ఇటుకల లోడు ట్రాక్టర్‌ను ద్విచక్ర వాహనం వెనుక నుంచి ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం చెందారు. ఈ ఘటన శనివారం విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారిపై గూడూరు మండలం తరకటూరు దగ్గర జరిగింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం..

జీవనోపాధి కోసం విజయవాడ సమీపంలోని పెనమలూరు మండల పరిధిలో నివాసం ఉంటున్న పరిమి ఆదామ్ బాబు(19), కొమ్మవరపు షారీన్(19), కోట కౌషిక్(21) శనివారం ద్విచక్ర వాహనంపై మంగినపూడి బీచ్‌కు బయలు దేరారు. మధ్యాహ్న సమయంలో పామర్రు మండలం నిమ్మకూరు నుంచి ఇటుకల లోడుతో మచిలీపట్నం వైపు వెళ్తున్న ట్రాక్టర్‌ను వేగంగా వచ్చి బలంగా ఢీకొట్టారు. దీంతో వాహనం నడుపుతున్న ఆదామ్‌బాబుతోపాటు వెనుక కూర్చున్న, కొమ్మవరపు షరీన్, కోట కౌషిక్ తీవ్ర గాయాల పాలయ్యారు. తలకు బలమైన గాయమవడంతో ఆదామ్‌బాబు ఘటనా స్థలంలోనే దుర్మరణం చెందగా, షరీన్ 108లో మచిలీపట్నం ఆసుపత్రికి తరలిస్తుండగా ప్రాణాలు విడిచాడు. కౌషిక్‌కు ప్రాణాపాయం లేదని వైద్యులు నిర్ధారించారు. ప్రమాద విషయం తెలుసుకున్న పెడన సీఐ నాగేంద్ర కుమార్, సిబ్బందితో ఘటనా స్థలానికి వచ్చి పరిస్థితి సమీక్షించారు. గూడూరు ఎస్ఐ కె.ఎన్.వి.సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం బందరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిమి ఆదామ్ బాబు(19), కోట కౌశిక్(21) స్వస్థలం ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం పొన్నవల్లి గ్రామం కాగా, కొమ్మవరపు షారోన్(21) స్వస్థలం పల్నాడు జిల్లా అంబడిపూడి. సమీప బంధువులు అయ్యే వీరు ముగ్గురు జీవనోపాధి కోసం విజయవాడకు వచ్చినట్టు పోలీసు విచారణలో వెల్లడైంది.

ఇంద్రకీలాద్రిపై వారాంతంలో భక్తుల రద్దీ

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ):వారాంతం, రెండో శనివారం సెలవు కావడంతో ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మ దర్శనానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. శనివారం తెల్లవారుజాము నుంచి పెద్ద ఎత్తున భక్తులు ఇంద్రకీలాద్రికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మరోవైపు అమ్మవారికి నిర్వహించిన పలు విశేష పూజల్లో ఉభయదాతలు విశేషంగా పాల్గొన్నారు. తెల్లవారుజామున అమ్మవారికి నిర్వహించిన ఖడ్గమాలార్చన, శ్రీచక్ర నవార్చన, లక్ష కుంకుమార్చన, చండీహోమం, శాంతి కల్యాణంతో పాటు హోమాలలో ఉభయదాతలు పాల్గొని తమ నామగోత్రాలతో పూజలు జరిపించుకున్నారు. మధ్యాహ్నం అమ్మవారికి మహా నివేదన సమర్పించేందుకు అర్ధగంటపాటు అన్ని దర్శనాలు నిలిపివేశారు. దీంతో భక్తుల రద్దీ మరింత పెరిగింది. సర్వ దర్శనంతోపాటు రూ.100, రూ.300, రూ.500 క్యూలైన్ల భక్తులు బారులు తీరి కనిపించారు.



క్యూలైన్‌లో దర్శనం కోసం వేచి ఉన్న భక్తులు

దసరా ఏర్పాట్లలో అలసత్వం వద్దు



ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దసరా ఉత్సవాల ఏర్పాట్లు నాణ్యత ప్రమాణాలతో ఉండాలని, ఎటువంటి అలసత్వం ఉన్నా, భక్తులకు అసౌకర్యం కలిగినా ఇంజినీరింగ్ అధికారులదే బాధ్యతని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ పేర్కొన్నారు. శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో ఈ నెల 22వ తేదీ నుంచి ప్రారంభమయ్యే దసరా ఉత్సవాలను పురస్కరించుకుని చేపట్టిన ఏర్పాట్లను పోలీసు, దేవస్థానం అధికారులతో కలిసి కలెక్టర్ లక్ష్మీశ శనివారం పరిశీలించారు. సుమారు నాలుగు గంటల పాటు ఆలయ పరిసరాల్లో కలియ తిరిగి ఏర్పాట్ల వివరాలు తెలుసుకున్నారు. తను గుర్తించిన పలు లోపాలను ఆలయ ఈఓ శీనానాయక్, ఇంజినీరింగ్ అధికారులకు తెలిపి వెంటనే సరిచేయాలని ఆదేశించారు. తొలుత ఘాట్‌రోడ్డు నుంచి ఆలయ ప్రాంగణంలోని గాలి గోపురం వరకు క్యూ లైన్లలో నడిచి వెళ్లిన కలెక్టర్ లక్ష్మీశ తాగునీరు, క్యూ లైన్ల ఫ్యాన్లను సరి చేయాలని సూచించారు. క్యూలైన్లకు వాడిన ఐరన్ పైపుల వల్ల భక్తులకు గాయాలు కాకుండా చూసుకోవాలని ఆదేశించారు. కొండ దిగువన, క్యూలైన్ల మధ్యలో కార్పొరేషన్ సహకారంతో టాయిలెట్లు ఏర్పాటుచేసి, వాటిని నిరంతరం శుభ్రంగా ఉంచాలన్నారు. పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని, భక్తులకు తాగునీరు, మజ్జిగ, పాలు, బిస్కెట్లను పంపిణీ చేయాలని సూచించారు. లక్ష్మీగణపతి విగ్రహం వద్ద గతంలో కొండ రాళ్లు విరిగి పడిన ప్రదేశాన్ని కలెక్టర్ పరిశీలించారు. మళ్లీ రాళ్లు విరిగిపడే పరిస్థితులు కనిపిస్తున్నాయని, జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఏడీసీపీ జి.రామకృష్ణ, వెస్ట్ ఏసీపీ దుర్గారావు, దుర్గగుడి ఈఓ శీనానాయక్, ఈఈలు కోటేశ్వరరావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

వాణిజ్యం

నిమ్మకాయల ధరలు

గుంటూరు జిల్లా తెనాలి మార్కెట్‌యార్డులో శనివారం నిమ్మకాయల క్వింటా ధర

కనిష్ఠం : రూ. **2,000** గరిష్ఠం : రూ. **2,800**

మోడల్ ధర రూ. **2,400**

క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ నేత అంజి అక్రమ అరెస్టు



వెల్దుర్తి: మండలంలోని గొట్టిపాళ్ల గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు బిక్కెం అంజిని పోలీసులు శనివారం అరెస్టు చేసి తీసుకెళ్లారు. ఆయన ప్రస్తుతం తెలంగాణాలోని మల్లేపల్లి వద్ద నివాసం ఉంటున్నారు. యాదవ సామాజిక వర్గానికి చెందిన అంజిపై అక్రమ కేసులు బనాయించిన పోలీసులు అరెస్టు చేసి ఎక్కడకు తీసుకెళ్లారో కుటుంబ సభ్యులకు కూడా తెలుపలేదు. దీంతో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

చెట్టుపై పడిన పిడుగు



మాచవరం: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడన ప్రభావంతో కురిసిన వర్షానికి మాచవరం సెయింట్ ఆన్స్ లయోలా ప్రేమ నిలయం హాస్టల్ ఆవరణలో ఉన్న కొబ్బరి చెట్టుపై శనివారం పిడుగు పడింది. ఆ సమయంలో విద్యార్థులందరూ హాస్టల్ గదుల్లోనే ఉండడంతో ఎటువంటి ప్రమాదం జరగలేదని సిస్టర్ కవిత తెలిపారు. పిడుగు పడిన సమయంలో విద్యుత్ శాఖ సిబ్బంది స్పందించి సరఫరాను నిలిపివేశారు. ఘటన స్థలాన్ని తహసీల్దార్ నాగమల్లేశ్వరరావు పరిశీలించారు. ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

రాజీ మార్గమే రాజ మార్గం

సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) విజయ్‌కుమార్‌రెడ్డి



జాతీయ లోక్ అదాలత్‌లో కేసు పరిష్కరిస్తున్న న్యాయమూర్తి విజయ్‌కుమార్‌రెడ్డి

సత్తెనపల్లి: రాజీ మార్గమే రాజ మార్గమని సత్తెనపల్లి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), సత్తెనపల్లి మండలం న్యాయసేవాధికార కమిటీ చైర్మన్ వి.విజయ్ కుమార్‌రెడ్డి అన్నారు. భారతదేశ వ్యాప్తంగా శనివారం జరిగిన జాతీయ లోక్‌అదాలత్‌లో భాగంగా సత్తెనపల్లిలో ఉన్న నాలుగు న్యాయస్థానాల్లో ఉన్న కేసుల్లో లోక్‌అదాలత్‌కు అనూహ్య స్పందన లభించింది. మూడు బెంచ్‌లుగా నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో ఒక బెంచ్‌కి న్యాయమూర్తిగా సత్తెనపల్లి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వి.విజయకుమార్ రెడ్డి, మెంబర్‌గా దివ్వెల శ్రీనివాసరావు, మరో బెంచ్‌కి న్యాయమూర్తిగా ప్రధాన సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) తౌషిద్ హుస్సేన్, మెంబర్‌గా న్యాయవాది సూరే.వీరయ్య, మరో బెంచ్‌కి న్యాయమూర్తిగా రెండవ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జె.సుజిన్‌కుమార్, మెంబర్‌గా గుజ్జర్లపూడి సురేష్‌లు వ్యవహరించారు. జాతీయలోక్ అదాలత్‌లో మొత్తం 504 కేసులు పరిష్కరించారు. వీటి ద్వారా రూ.1,81,33,487 నగదు చేతులు మారాయి. వీటిలో సివిల్ 75, క్రిమినల్ 425 కేసులు ఉండగా పీఎల్‌సీ నాలుగు కేసులు ఉన్నాయి. కార్యక్రమంలో న్యాయవాదులు అంకాళ్ల వెంకటేశ్వర్లు, సయ్యద్ రహీమ్, పాపారావు, న్యాయవాదులు, బ్యాంక్ మేనేజర్లు, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సబ్ జైల్లో ఉన్న కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే బొల్లా ములాఖాత్



ములాఖాత్ అయిన తర్వాత జైలు నుంచి బయటకు వస్తున్న మాజీ ఎమ్మెల్యే బొల్లా

వినుకొండ: నరసరావుపేట సబ్‌జైలులో ఉన్న వైఎస్సార్ సీపీకి చెందిన కార్యకర్తలతో వైఎస్సార్ సీపీ పీఏసీ మెంబరు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు శనివారం ములాఖాత్ అయ్యారు. బొల్లా మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ కార్యకర్తలపై అన్యాయంగా 307 కేసులు నమోదు చేసి కోర్టు ద్వారా రిమాండ్ విధించడం దారుణమన్నారు. మా కార్యకర్తలకు అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. వినుకొండ నియోజకవర్గంలో ప్రతిచోట టీడీపీ అరాచక పాలన కొనసాగిస్తుందని, ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. శావల్యాపురం మండలం కారుమంచి గ్రామ వైఎస్సార్ సీపీ కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. పార్టీ శ్రేణులు ఏకతాటిపై నిలిచి తప్పుడు కేసులకు ప్రతిఘటనగా నిలవాలని పిలుపునిచ్చారు.

22న చలో అసెంబ్లీ జయప్రదం చేయండి

ఏపీ కౌలు రైతు సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరిబాబు



కరపత్రం ఆవిష్కరిస్తున్న కౌలు రైతు సంఘ నాయకులు

నరసరావుపేట: కౌలు రైతుల సంక్షేమం, హామీల అమలుకు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 22న విజయవాడలో నిర్వహించే చలో అసెంబ్లీ కార్యక్రమంలో కౌలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఏపీ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు పిలుపునిచ్చారు. శనివారం కోటప్పకొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో చలో అసెంబ్లీ ర్యాలీ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హరిబాబు మాట్లాడుతూ కౌలు రైతులను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 400 మంది రైతులు, కౌలు రైతులు ఆత్మహత్య చేసుకుంటే ఆయా కుటుంబాలను పరామర్శించలేదని, పరిహారం ఇవ్వలేదని మండిపడ్డారు. అసెంబ్లీ, మండలిలో మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు కౌలు రైతు కొత్త చట్టం అమలుకు కృషిచేయాలన్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ అసమర్థ విధానాలే కౌలు రైతుల ఆత్మహత్యలకు దారితీస్తున్నాయన్నారు. కౌలు రైతుల సంక్షేమం కోసం సంఘం ఆధ్వర్యంలో దశలవారీ పోరాటాలు చేస్తామన్నారు. కౌలు రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు కామినేని రామారావు, సంఘం నాయకులు టి.పెద్దిరాజు, కె.ఆంజనేయులు, అమరలింగేశ్వరరావు పాల్గొన్నారు.

మొబైల్ మెడికల్ రైలు ప్రారంభం



జెండా ఊపి రైలును ప్రారంభిస్తున్న డీఆర్ఎం సుధేష్ఠ సేన్

లక్ష్మీపురం: మొబైల్ మెడికల్ రైలు ఉద్యోగుల ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని గుంటూరు డీఆర్ఎం సుధేష్ఠ సేన్ అన్నారు. గుంటూరు రైల్వే స్టేషన్‌లో శనివారం ఈ రైలును డివిజన్ వైద్య నిపుణులు లలిత, కార్పొరేట్ ఆసుపత్రుల వైద్యులు, పారామెడికల్ సిబ్బందితో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ రైలులో రైల్వే ఉద్యోగులకు ఆరోగ్య పరీక్షలు, స్క్రీనింగ్ నిర్వహించి అవసరమైన చికిత్స అందిస్తారన్నారు. పని చేస్తున్న స్టేషన్‌ల వద్దే సేవలు అందుతాయని చెప్పారు. డాక్టర్ సీహెచ్ శ్రీనివాసు, డీఎంవో డాక్టర్ వి.సింధు దీనిని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏడీఆర్ఎం ఎం.రమేష్‌కుమార్, సీనియర్ డీఓఎం జె.శ్రీనాథ్, సీనియర్ డీసీఎం ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాయామ ఉపాధ్యాయుడు గోపీపై విచారణకు ఆదేశం

కర్లపాలెం: మండల పరిధిలోని చింతాయపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో వ్యాయామ, ఎన్‌సీసీ ఉపాధ్యాయుడిగా గతంలో పనిచేసిన మద్దెన గోపీపై వచ్చిన ఆరోపణలపై విద్యాశాఖ అధికారులు విచారణ జరిపేందుకు సిద్ధమయ్యారు. ఎన్‌సీసీ విద్యార్థులకు ప్రభుత్వం నుంచి ఒక్కొక్కరికీ వచ్చిన రూ.3,800 స్వాహా చేశారని ఆరోపణలు వచ్చాయి. దీనిపై 'విద్యార్థుల సొమ్ము స్వాహా' అంటూ పత్రికల్లో కథనాలు రావడంతో గోపీపై విచారణ జరిపేందుకు సిద్ధమయ్యారు. ఆర్జేడీ లింగేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖాధికారి పురుషోత్తమ్, జిల్లా ఉప విద్యాశాఖాధికారి సురేష్‌ను విచారణాధికారిగా నియమించారు. ఆయన ఈనెల 15న చింతాయపాలెం ఉన్నత పాఠశాలకు వెళ్లి ఎన్‌సీసీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులను విచారించనున్నారు.

బాలుడి మృతదేహం కాలువలో లభ్యం

వారం కిందట అదృశ్యం

కొల్లూరు: కనిపించకుండా పోయిన బాలుడు శవమై కాలువలో లభ్యమైన సంఘటన కొల్లూరులో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు.. కొల్లూరు శివారు కేటీ కాలనీకి చెందిన తుమ్మా చింతయ్య కుమారుడు సుబ్రహ్మణ్యం (12) చిన్ననాటి నుంచి మతిస్థిమితం లేకుండా ఫిట్స్ వ్యాధితో బాధపడుతున్నాడు. ఈనెల 6 నుంచి కనిపించకపోవడంతో నిరక్షరాసులైన తల్లిదండ్రులు చుట్టుపక్కల వెతికి ఊరుకున్నారు. అప్పట్నుంచి కనిపించకుండా పోయిన బాలుడు పశ్చిమ బ్యాంక్ కెనాల్ నుంచి కేటీ కాలనీ వైపు ప్రవహించే పంట కాలువలో శవమై శనివారం కనిపించాడు. మృతదేహాన్ని గమనించిన స్థానికులు తల్లిదండ్రులతో పాటు కొల్లూరు పోలీసులకు సమాచారం అందించారు. మృతి చెంది వారం రోజులు గడుస్తుండటంతో మృతదేహం పూర్తిగా కుళ్లిపోయి, ఛిద్రమైన స్థితిలో ఉంది. కొల్లూరులో ఈనెల 6న రెండు వినాయక నిమజ్జనోత్సవాలు జరిగాయి. ఇందులో ఏదో ఒక విగ్రహ ఊరేగింపు వెంట బాలుడు వెళ్లి, కాలువలో పడి మరణించి ఉండవచ్చనే అనుమానాలు స్థానికంగా వ్యక్తమవుతున్నాయి.ఫిట్స్‌తో బాధపడుతున్న తమ కుమారుడు ప్రమాదవశాత్తు పంట కాలువలో పడి మరణించి ఉండొచ్చని తండ్రి ఫిర్యాదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ జానకీ అమరవర్ధన్ తెలిపారు.

డబ్బు డిమాండ్ చేసిన వ్యక్తిపై కేసు

మంగళగిరి: గోవులను తరలిస్తున్న లారీని ఆపి డబ్బు డిమాండ్‌చేసిన గుంటూరుకు చెందిన వ్యక్తిపై కేసు నమోదైంది. శనివారం రూరల్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు... అనిల్ బెహరా గతంలో బీజేపీలో కొనసాగాడు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడడంతో పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. కొంత కాలంగా గోవులను తరలిస్తున్న లారీలను ఆపి బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వసూలు చేస్తున్నాడు. చిలకలూరిపేటకు చెందిన గోవుల స్మగ్లింగ్ వ్యాపారి ఇతనికి సహకారం అందిస్తున్నాడు. శనివారం నగర పరిధిలోని కాజ టోల్‌గేట్ వద్ద లారీని ఆపి బెదిరింపులకు దిగగా, తాము చట్టప్రకారం రవాణా చేస్తున్నామని, డబ్బులు ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించడంతో రూరల్ స్టేషన్‌లోని పోలీస్ సిబ్బంది సహకారంతో అనిల్ లారీని స్టేషన్‌కు తరలించాడు. లారీ బిల్లులు తనిఖీ చేసిన పోలీసు అధికారులు అక్రమ రవాణా జరగడం లేదని చెప్పారు. లైవ్ స్టాక్ ఆన్ వీల్స్ వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనిల్ బెహరాపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

యూరియా సరఫరాలో ప్రభుత్వం విఫలం

లక్ష్మీపురం(గుంటూరువెస్ట్): రాష్ట్రంలో రైతులకు యూరియా అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి వైఫల్యం చెందిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కౌలు రైతుల సంఘం ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య మండిపడ్డారు. కాంప్లెక్స్ ఎరువుల ధరలు పెరిగినా తగ్గింపు ప్రయత్నం చేయలేదని ఆరోపించారు. గుంటూరు కొత్తపేటలోని మల్లయ్యలింగం భవన్‌లో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రం నుంచి యూరియా రాబట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర జాప్యం చేసిందని ధ్వజమెత్తారు. అందువల్లే యూరియా రైతులకు అందలేదన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొల్లి రంగారెడ్డి, పచ్చల శివాజీ, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.విట్టల్ రెడ్డి, పీవీ జగన్నాథంలు మాట్లాడుతూ.. యూరియా కొరత తీవ్రంగా ఉంటే గతంలో కంటే బాగా సరఫరా చేశామని చెప్పటం హాస్యాస్పదంగా ఉందన్నారు.

పాలకవర్గం నియామకానికి మల్లగుల్లాలు

- వర్గాల పోరుతో కూటమి పాలకులు వెనుకడుగు
- శ్రీ పానకాల లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఇదీ పరిస్థితి



ఆలయ గాలి గోపురం

మంగళగిరి: రాజధానిలో ప్రతిష్టాత్మకమైన మంగళాద్రిలో వేంచేసి వున్న శ్రీ పానకాల లక్ష్మీనృసింహ స్వామి ఆలయ పాలకవర్గం నియామకంపై కూటమి ప్రభుత్వం మల్లగుల్లాలు పడుతోంది. ఆగస్టు 26వ తేదీతోనే పాలక వర్గానికి దరఖాస్తులు దాఖలు ముగియగా, 36 మంది కూటమి నాయకులు దరఖాస్తు చేశారు. ఆలయ అధికారులు వాటిని దేవదాయ శాఖ కమిషనర్ కార్యాలయానికి పంపారు. రాజకీయ జోక్యం అధికం కావడం, పాలకవర్గ సభ్యులను నియమించేందుకు కూటమి నాయకులలో పోటీ, పదవులు విక్రయించుకున్నారనే విమర్శలతో ప్రభుత్వం ముందడుగు వేయలేకపోతోంది. భారీగా ఆదాయం వచ్చే ఆలయ కావడంతో పాలకవర్గం తమ చేతులలో ఉంచుకోవాలని కూటమి పార్టీలు పట్టుదలతో ఉన్నాయనే చర్చ జోరుగా సాగుతోంది. పాలకవర్గంలో ఎక్స్ అఫీషియో సభ్యుడితో కలిపి 12 మంది సభ్యులకు అవకాశం ఉంది. ట్రస్ట్ బోర్డు చైర్మన్ సహా ఇతర పదవులలో అధికంగా తమ వారిని నియమించాలని బీజేపీ పట్టుపడుతున్నట్లు తెలిసింది. ఇదే స్థాయిలో జనసేన, టీడీపీ నుంచి కూడా పోటీ అత్యధికంగా ఉంది. పాలక వర్గం నియామకంపై ప్రభుత్వం, మంత్రి ఆచితూచి అడుగులు వేస్తున్నట్లు సమాచారం. పాలకవర్గాన్ని వెంటనే నియమించి ఉత్కంఠకు తెరదించాలని కూటమి పార్టీల నాయకులు కోరుతున్నారు.

ఈపీఎస్ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి



ఎమ్మెల్సీ గోపిమూర్తికి విజ్ఞాపన పత్రం అందజేస్తున్న అసోసియేషన్ నాయకులు

కృష్ణలంక(విజయవాడతూర్పు): రాష్ట్రంలోని ఈపీఎస్ పెన్షనర్ల సమస్యలను కూటమి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి డిమాండ్ చేశారు. రాఘవయ్య పార్కు సమీపంలోని ఎంబీ విజ్ఞాన కేంద్రంలో ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఎన్.ఎ.శాస్త్రి అధ్యక్షతన శనివారం రాష్ట్ర సదస్సు జరిగింది. ముఖ్యఅతిథి గోపిమూర్తి మాట్లాడుతూ.. ఈపీఎస్ పెన్షనర్ల సమస్యలపై కూటమి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. రాష్ట్రంలో మూడు లక్షలుగా ఉన్న ఈపీఎస్ పెన్షనర్లకు సామాజిక పెన్షన్లు ఇవ్వడానికి శాసనమండలిలో ప్రశ్నిస్తానని హామీ ఇచ్చారు. 12వ పీఆర్‌సీ కమిషనర్‌ను నియమించి మధ్యంతర భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆలిండియా కోఆర్డినేషన్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ డి.మోహనన్ మాట్లాడుతూ.. భవిష్యత్తులో పెన్షనర్లు పీఆర్‌సీ లబ్ధి పొందకుండా పెన్షన్ రీవాల్యుయేషన్-2025 బిల్లును తీసుకురావడం అన్యాయమన్నారు. దీనికి వ్యతిరేకంగా పెన్షనర్లు అందరూ ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకుడు ఎం.జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో రెండు ప్రభుత్వాలు పెన్షనర్ల సమస్యలపై బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నాయని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సత్తిరాజు తీర్మానాలను ప్రవేశపెట్టి భవిష్యత్ కర్తవ్యాలను వివరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు పెన్షనర్ల తరఫున ఎమ్మెల్సీ గోపిమూర్తికి విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ సదస్సులో బ్యాంకు పెన్షనర్స్ సంఘం నాయకుడు ఎం.రామారావు, రైల్వే పెన్షన్ సంఘం నాయకుడు త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

REAL ESTATE

■ గుంటూరు NH16 వద్ద 1000 Sft 2BHK న్యూ ఫ్లాట్ 22ల, కంతేరు, లామ్, జొన్నలగడ్డ CRDA గ॥ 20, 23 వేలు స్పాట్ రిజిస్ట్రేషన్. 83418 39704

■ గుంటూరు సిటీ,గోరంట్ల,లాం, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కంతేరు, కాజా మరెక్కడైనా ఫ్లాట్స్ అ/కొన॥ సంప్ర: జనచైతన్య మా ప్రత్యేకత. 7382396677

■ గుంటూరు సిటీ, టీచర్స్ కాలనీ, మల్లికార్జున రావుపురం,సాయిసిటీ,గోరంట్ల,రెడ్డిపాలెం,అగతవరప్పాడు, పెదకాకాని, కాజా ప్లాట్లు అ॥ కొ॥ స్పాట్ రిజిస్ట్రేషన్. జనచైతన్య ప్రత్యేకత. 98494 73838

FOR SALE

■ BSNL POSTAL HOUSING SOCIETY Residential and Commercial Sites near Bengaluru International Airport. Rs:1400/- per sqft Bang on 8 Lane (330 feet Ring road) Booking Open for General public Call: 90715 34000

BUILDING FOR SALE

■ బిల్డింగ్ అమ్మకమునకు 2 లక్షల 5 వేలు అద్దె వచ్చున్న బిల్డింగ్ 275 గజముల స్థలము 4 ఫ్లోర్లు 2/9 బ్రాడీపేటలో అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్. నం: 8008885557, 9390430662

HOUSE FOR SALE

■ తెనాలి ఐతానగర్ గోలిదొంక వాటర్ ప్లాంట్ రోడ్, ఉత్తరం ఫేస్, పూర్తి వాస్తు ఇండిపెండెంట్ హౌసెస్ అమ్మకం. రాఘవ. 9133391224

LAND FOR SALE

■ తెనాలి, పినపాడు పాత రామమందిరం దగ్గర్లో 130 గజాల ఇంటి స్థలము అమ్మకమునకు కలదు. గజం 15000 మాత్రమే. సంప్ర: 94912 27430

OLD BUILDINGS

■ పాతబిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకుల షెడ్‌లు పగలగొట్టబడును. పాత కలప, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్ర॥ 9703290782, 9700442419

PLOT FOR SALE

■ తూర్పు ఫేస్ కార్నర్ ప్లాట్ తెనాలి రామలింగేశ్వరపేట పాత ఆర్టీసి డిపో దగ్గర తోటవారివీధి నెం-2, 50x36 అడుగులు మొత్తం 200 గజాలు తూర్పు దక్షిణం రోడ్డు క్లియర్ టైటిల్ గజం 15000 (రేటు మాట్లాడుకోవచ్చు) ఫోన్ నెంబర్: 93997 64507

■ గుంటూరు-సత్తెనపల్లి వెళ్లే 4 లైన్ల హైవే కంటెపూడి గ్రామం ఐక్కును ఆనుకొని వున్న వెంచర్‌లో ఓపెన్ ప్లాట్లు అమ్మబడును. 9866888668

20% Discount AUG 27- SEP 30 గుంటూరు-చి.పేట హైవేలో 100 పడకల ESI హాస్పిటల్ నిర్మించపడుచున్న [illegible] 8331095126, 9100752099

SALE / LEASE

■ 500 చ.గ.లో తూర్పు ఫేసింగ్ హాస్పిటల్ బిల్డింగ్ అమ్మబడును. తూ:50, ప:40, ఉ:100, ద:100 అ॥లు. ఆంధ్రాబ్యాంకు ప్రక్కన శ్రీరామనగర్ రోడ్డు, AT అగ్రహారం, గుంటూరు. 94901 22145

TO-LET

■ అరుణ్మనగర్ మెయిన్‌రోడ్ & బంగ్లా ఎదురు వెంకట లక్ష్మీనిలయం 2వఫ్లోర్‌లో 24గం॥ మంచి నీటితో అన్ని సౌకర్యాలతో ఫ్యామిలీలకు, బ్యాచిలర్లకు తక్కువ ధరకు అద్దెకు కలదు. 9959125880

■ తెనాలి మారీసుపేట CM కాలనీ 9వ లైనులో 65 గజాలలో పడమర, దక్షిణం కార్నర్ గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న (3 షాపులు గల) 3అంతస్తుల బిల్డింగ్ B/F అమ్మకం.9032937905

■ గుంటూరు అరండల్ పేట 9/1లోని-మందపాటి మెన్షన్ నందు (సిటీ యూనియన్ బ్యాంక్ ఎదురు) 1200sft 1వ ఫ్లోర్ కమర్షియల్ స్పేస్ చిట్ కంపెనీలకు, ఇన్సూరెన్స్ కంపెనీలకు, ఇతర ఏదైనా ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. పార్కింగ్, లిఫ్ట్ సౌకర్యం కలదు. సంప్ర: 9441244650, 6300009052

SERVICES

BOREWELLS

■ విజయ బోర్‌వెల్స్: 4-1/2, 6-1/2, 7" & 8" అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. గుంటూరు. సంప్ర॥ 9866222717, 9848183887

MARRIAGE SERVICES

■ క్రిస్టియన్/MBA, MA, BED/టీచర్ /5.10, వయస్సు: 29, 2స్టేర్ బిల్డింగ్ కోటి ఆస్తి గల వరునికి B.Sc మాథ్స్ / సైన్స్ టీచర్ వధువు కావలెను. సంప్ర॥ 8374920642, 9701485097

PERSONAL CARE

■ ఆరోగ్యంగా ఉన్న తెల్లటి పెంపుడు కుక్కను జంతు ప్రేమికులకు ఉచితముగా ఇవ్వబడును. సంప్రదించండి: 9701252390, 9866039845

WANTED

■ డ్రైవర్స్ కావలెను (Day మరియు Night షిఫ్ట్) ఆటోమేటిక్ మరియు మ్యాన్యువల్ కారు నడిపిన అనుభవం ఉండవలెను. తగిన లైసెన్స్ ఉండాలి. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. అర్హతను బట్టి PF మరియు ESI సదుపాయం కలదు. పనిచేయు స్థలం: గుంటూరు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 92487 22282

■ ప్రముఖ ఇంటి ఆహార వాణిజ్య సంస్థ హోమ్ ధాలి గుంటూరు నందు ఫిమేల్ ఫుడ్ క్వాలిటీ చెకింగ్ లీడ్ కావలెను. జీతం: 25000/- - 32000/- ఫోన్ కొరకు సంప్రదించండి. 98885 62228, 93819 82818

■ గుంటూరులో ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు డిగ్రీ చదివి కంప్యూటర్ నాలెడ్జ్ గల రిసెప్షనిస్ట్ కావలెను. సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 9951424412, 9900961963

■ తెనాలిలోని ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు లేడీ క్యాషియర్, డెలివరీ బాయ్స్ కావలెను. మంచిజీతం. సంప్ర: 81437 60031

■ ఓవర్సీ ఎడ్యుకేషన్ నందు పనిచేయుట కు టెలికాలర్స్ మరియు IELTS ఫ్యాకల్టీ కావలెను. ఓవర్సీస్ ఎడ్యుకేషన్లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 95024 33551

■ ఓపెన్ ప్లాట్లు, అపార్ట్‌మెంట్స్,విల్లాస్ అమ్ముటకు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టెలికాలర్స్ కావలెను. మీఆర్థిక సమస్యలని ఎదుర్కొనుటకు రియల్ ఎస్టేట్, మార్కెటింగ్ అద్భుతమైన ప్లాట్ ఫామ్, కృషి ఉంటే మీరే ధనవంతులవుతారు. రండి. 83411 83101

■ Wanted Accounts senior manager to work a reputed company at guntur. Mini 5 to 10 years exp. Taxation knowledge is must. Cont: 9133399257

■ Need Accountant (M/F) with 3-5 yrs. Exp. in Tally Prime, Excel Typing, Timings 10am- 7pm, Near Mirchi Yard Spices Company. Phone: 9441547648

■ Wanted B-pharmacy/ D-pharmacy Candidates to work in a pharmacy in guntur city Pci Registration Mandatory. 63009 75241

■ తుమ్మలపాలెం ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు మేల్ సెక్యూరిటీ గార్డ్స్ & ASO కావలెను. మంచి జీతం PF, ESI. Q: టెన్త్, ఇంటర్, 26 రో॥, 8 గం॥ వ. 48 సం లోపు 94418 53786

■ విజయవాడలో A/C Rental Events కంపెనీకి డ్రైవింగ్ తెలిసిన హెల్పర్స్, A/C టెక్నీషియన్స్ కావలెను. జీతం.20-25,000/- భో+వసతి+ఫ్రీ ట్రైనింగ్. ✆ 99660 44671

■ ఎలైట్ ఇన్‌ఫ్రా రియల్ ఎస్టేట్ వారికి గుంటూరు నందు Open Plots మార్కెటింగ్ చేయుటకు 2 సం॥ల అనుభవం గల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ & సైట్ సూపర్‌వైజర్స్ కావలెను. గుడ్ శాలరీ+ ఇన్సెంటివ్స్ ✆ 77997 52299

■ రామకృష్ణ గ్రూప్ (AP NO-1), VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు, ఇంటి/ వంట పని, బేబీ కేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీ 16-18 వేలు. ఏజెంట్ల కమీషన్ 5000/- ✆ 93981 78409, 82475 00792

■ తెనాలిలోని ప్రముఖ కంపెనీకి MS ఆఫీస్ అనుభవం గల స్టాఫ్ (M) MBA/BBA చదివిన అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది కావలెను. మంచి జీతం. 9490457852, 9490457859

■ నిరుద్యోగ యువతీ యువకులకు ఉచితంగా Software Courses, Softskills & spoken English లలో ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశం. Training కాలంలో అభ్యర్థులకు ఉచితంగా భోజనం & వసతి సౌకర్యాలు. ✆85200 55679

■ శ్రీరామ్ చిట్స్, పేరేచర్ల, మంగళగిరి, చిలకలూరిపేట, రేపల్లె, పొన్నూరు, కర్లపాలెం, చెరుకుపల్లి, దుగ్గిరాల, నగరం, నిజాంపట్నం లలో పనిచేయుటకు మార్కెటింగ్ మేనేజర్లు 1 సం॥ నుండి 5 సం॥ అనుభవం. Qul: డిగ్రీ, జీతం: 15000 ఆపైన + DA +ఇన్సెంటివ్స్. Age 30సం॥ల లోపు 9100042655

■ సిటీ జంబో జిరాక్స్ 8/1, అరండల్‌పేట గుంటూరు నందు జిరాక్స్ తీయుటకు యువకులు & కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. గుంటూరు లోకల్ వారు మాత్రమే. సంప్ర॥ 9441065559

■ M.Sc Microbiology/B.Sc MLT Qualified, required to work at Micro Lab, Guntur. Salary : 20,000/- onwards. 9441356804

■ తెనాలి దగ్గర దుగ్గిరాలలో ప్రముఖ కాఫీ పరిశ్రమకు అనుభవం గల మగ /ఆడ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. సంప్ర. ✆ 70939 24466, 92980 11777

■ Required HR Cum Admin Manager for Manufacturing Company at Nindra, Chittoor Dist UG / PG with Min.12yrs Exp, Role: HR, Compliances,Liasoning,Admin, EMail:hr@tyromerindia.com

■ హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను పేషెంట్లను చంటిపిల్లలను చూసుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి ఫుడ్. జీ : 18K. Ph: 9640468899, 9640258899

■ షిరిడీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో లేడీ వార్డెన్స్, లేడీ కేర్‌టేకర్స్, నర్సులు, కాంపౌండర్స్,వాచ్‌మెన్స్, సెక్యూరిటీ గార్డ్స్, డ్రైవర్స్, భార్యాభర్తలు కావలెను. 8985114453/ 9391036931

■ రామకృష్ణ ఓల్డేజ్ హోమ్ (TG NO-1) నాగోల్ Hyd శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవ వంట/ఇంటిపని బేబీకేర్ కై M/F వర్కర్స్ కా॥. భో+వ+ జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5వేలు కమీషన్ 9505495588/ 9618802390

■ Granite Block Marker required at Madanapalli. 9844030831, kandoi@indiagranite.com

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో [illegible]

కెనరా బ్యాంక్ Canara Bank Syndicate

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీస్, డి.నెం.54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మీ అవెన్యూ, శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ : 8331011695. ఇ-మెయిల్ : armvij@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

[illegible] తేది.30.09.2025న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన [illegible]

ఇ-వేలం తేదీ & సమయం : తేది.30.09.2025, ఉ॥02.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు (అమ్మకం ముగిసే వరకు ప్రతి 5 నిముషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపులతో) ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది : 30.09.2025, ఉ॥ 12.00 గం॥ల లోపు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును మెస్సర్స్ పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/ NEFT ద్వారా తేది: 30.09.2025, ఉ॥ 12.00 గం.ల లోగా పొందుపరచి జమ చేయాలి.

	ఋణగ్రహీత / హామీదారులు & బ్రాంచ్ వివరములు (అన్నీ ఖాతాలు ఎ.ఆర్.ఎమ్ బ్రాంచ్, విజయవాడకు బదిలీ చేయడమైనది)	తనఖాలో ఉన్న ఆస్తి వివరములు	రిజర్వు ధర (రూ.లలో)	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
1	గుంటూరు మెయిన్ బ్రాంచ్, గుంటూరు. శ్రీ గోనిశెట్టి శివ నాగరాజు, తండ్రి : శ్రీ [illegible] మరియు శ్రీమతి గోనిశెట్టి [illegible] బకాయి మొత్తం : రూ.41.75 లక్షలు + వడ్డీ + ఇతర ఖర్చులు	షెడ్యూలు-ఎ (స్థలం): గుంటూరు జిల్లా [illegible] GOMs నెం.278, తేది.12.07.2012 [illegible] "శ్రీ సాయి రాధా మాధవ బృందావనం" [illegible] ప్లాట్ నెం.304. హద్దులు: డీడ్ ప్రకారం.	రూ. 19.20 లక్షలు	రూ. 1.92 లక్షలు
2	బ్రాడీపేట బ్రాంచ్, గుంటూరు. మెస్సర్స్ సాయి చరణ్ ట్రేడర్స్, ప్రొప్రైటర్ : శ్రీ శ్రీనివాస్ జేతంచర్ల, తండ్రి : వి. వెంకటేశ్వర్లు బకాయి మొత్తం : రూ.45,23,664.88 పై + వడ్డీ + ఇతర ఖర్చులు	(డాక్యుమెంట్ నెం.1093/1994 ప్రకారం) శ్రీనివాస్ జేతంచర్ల గారి పేరున కలదు: గుంటూరు జిల్లా, చిలకలూరిపేట, బ్లాక్ నెం.7, గాంధీపేట, పాత పోస్ట్ ఆఫీస్ రోడ్డు, డోర్ నెం.7-262 లోని 101 చ.గజాల విస్తీర్ణంతో గల నివాస ఇంటి యొక్క ఆస్తి శ్రీ జేతంచర్ల శ్రీనివాస్, తండ్రి : వెంకటేశ్వర్లు గారి పేరున కలదు. హద్దులు: డీడ్ ప్రకారం.	రూ. 40.90 లక్షలు	రూ. 4.09 లక్షలు

ఆస్తి నెం.1 తనిఖీ తేది & సమయం : తేది.24.09.2025, ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు

ఆస్తి నెం.2 తనిఖీ తేది & సమయం : తేది.26.09.2025, ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com) లో పర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విజయవాడ అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్ : 8331011695.

బ్యాంకుకు తెలిసిన / తెలియని బకాయిలు / ట్యాక్సులు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతో పాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది. బిడ్డర్లు తమ ఆఫర్లను, ఆస్తి రిజర్వు ధర 25 లక్షల వరకు ఉన్న వాటికి రూ.10,000/- గుణింపులో హెచ్చించవలెను. రిజర్వు ధర 25 లక్షల నుండి 100 లక్షల వరకు ఉన్న వాటికి రూ. 25,000/- గుణింపులో హెచ్చించవలెను మరియు రిజర్వు ధర 100 లక్షల కన్నా ఎక్కువ ఉన్నట్లయితే రూ.50,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసే లోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు.

ఇ-వేలం విధానం, నియమ నిబంధనలు కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి : మెస్సర్స్ పిఎస్‌బి అలియన్స్ (baanknet), వెబ్‌పోర్టల్ : "https://baanknet.com/eauction-psb". హెల్ప్‌డెస్క్: 7046612345/6354910172/8291220220/9892219848/8160205051, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది : 12-09-2025, ప్రదేశం : విజయవాడ   సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్